ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

01-11-2025,శనివారం

## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్



**హైదరాబాద్,నవంబర్01:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు మరియు కాంట్రాక్టర్లకు గుడ్ న్యూస్ అందించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం శుక్రవారం (అక్టోబర్ 31) నాడు మొత్తం రూ.1,032 కోట్ల నిధులను ఒకేసారి విడుదల చేసింది. ఇందులో ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం రూ.712 కోట్లు,అలాగే పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల శాఖల కాంట్రాక్టు బిల్లులకోసం రూ.320 కోట్లు ఉన్నాయి.ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలుదశలవారీగా తీర్చాలనే నిర్ణయం కింద ఈనిధుల విడుదల చేపట్టినట్లు ఆర్థిక శాఖ తెలిపింది.గత జూన్ నెలలో మంత్రివర్గం నిర్ణయించిన ప్రకారం ప్రతినెల రూ.700కోట్లు విడుదలచేయాలనే ప్రణాళికలో ఇదిమరో విడతగా భావించబడుతోంది.ఉద్యోగుల బకాయిలలో ప్రధానంగా వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులు,లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, మరియు ఇతర వ్యక్తిగత క్లెయిమ్‌లు ఉన్నాయి.ఈ బకాయిలు గతంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండడంతో అనేక మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా విడుదల చేసిన రూ.712 కోట్లతో ఆ ఇబ్బందులకు కొంత ఉపశమనం లభించనుంది. అయితే ఇప్పటికీ సుమారు రూ.7వేల కోట్లకు పైగా బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ప్రభుత్వం ప్రతినెలా స్థిరంగా నిధులు విడుదల చేస్తే, ఈ బకాయిలు ఆరు నెలల్లోపే పూర్తిగా క్లియర్ కావచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బదలీ వివాదాల్లో ఖిగ్రామాలు ఇక కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకుంది.గతంలో పూర్తి చేసిన పనులకు సంబంధించి రూ.10లక్షలలోపు విలువైన బిల్లులను పూర్తిగా చెల్లించాలని నిర్ణయించింది. >>2



## పరకామణి కేసులో

### రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!

**తిరుమల,నవంబర్01:** వడ్డీకాసుల వెంకన్న పరకామణిలో 2023లో అమెరికన్ డాలర్ల చోరీ కేసులో నిందితుడుగా ఉన్నసివిరవికుమార్ ఆస్తులపై విచారణ చేయడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ కేసులో అక్రమాలు అవకతవకలు జరిగాయనే దిస్పష్టమైందని,సమగ్ర దర్యాప్తుజాప్యంజరిగిందని,త్వరగా విచారణ చేపట్టి డిసెంబర్ 2కి పూర్తిచేయాలని ఐదురోజుల క్రిందట హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు.ఈఆదేశాల్లో రవికుమార్కు అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి?ఏ మేరకు ఆస్తులు సంపాదించారు.అనే కోణంలో విచారణ చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. తాజాగాశుక్రవారం ఉదయం ఏసిబి డిజి అతుల్ ౦్సగ్ తిరుమలకు రావడంతో ఈ కసులో దర్యాప్తు మొదలైందని టిటిడి వర్గాల్లో చర్చనీ యాంశంగా మారింది.ఇదిలా ఉండగా ఈ కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. పరకామణచోరీ కేసులో కౌంటర్గాఖలు చేయాలని దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టిటిడి ఇఒకు హైకోర్టు నోటీసులిచ్చింది.లోక్‌అదాలత్‌ఇచ్చిన ఉత్తర్వులను చట్ట బద్ధత తేల్చే వ్యవహారాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి >>2

## గీత దాటితే వేటు తథ్యం



.పార్టీ కేడర్ ఎంపవర్మెంట్‌పై పూర్తి స్థాయి చర్చ చంద్రబాబు దృష్టి

.తిరువూరు విభేదాలపై ఎంపీ కేశినేని చిన్ని

.మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీచేశారు.

.టీడీపీ నేతలతో చంద్ర బాబు సమావేశం అయ్యారు.

**విజయవాడ,నవంబర్01:**పార్టీ ప్రజాప్రతినిధులపైనే టీడీపీ కార్యకర్తలు వర్గాలుగా విడివిడిపోయి ఆరోపణలు చేస్తూ రోడ్డుకు ఎక్కడవంటి చర్యలను ఎంత మాత్రం సహించేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ నేత,ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.ఈ వర్గాలను ప్రజాప్రతినిధులు ప్రోత్సహించడనాన్ని ఉపేక్షించేది లేదన్నారు.టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు.టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు.శుక్రవారం టీడీపీ నేతలతో చంద్ర బాబు సమావేశం అయ్యారు.తిరువూరు విభేదాలపై ఎంపీ కేశినేని చిన్ని ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీనేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు.ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమ శిక్షణ కమిటీకి అప్పగించారు,ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు.తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్,ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యా లయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు >>2

## బంగారం ధరల్లో భారీ మార్పు..తులం ఎంతంటే !!



**న్యూఢిల్లీ,నవంబర్01:** భారతదేశంలో బంగారానికి ఉన్న క్రేజ్ ఎప్పటికీ తగ్గేది కాదు.మహిళలు ముఖ్యంగా బంగారు ఆభరణాలపై ప్రత్యేకమైన అభిమానంచూపుతారు.పండగలు,శుభకార్యాలు, వివాహాలు వంటి వేళల్లో బంగారం కొనుగోలు అనేది మన సంప్రదాయంలో భాగమైంది. అంతేకాకుండా,ఆడపిల్ల పెళ్లి వేళ ఆమెకు బంగారం ఇచ్చి అత్తింటికి పంపడం మన సంస్కృతిలో ఉన్న ఒక ముఖ్యమైన ఆచారం.ఈ విధంగా బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాకుండా,సామాజిక ప్రతిష్ఠకు ప్రతీకగా కూడా నిలుస్తుంది.అంతర్జాతీయంగా పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు,యుద్ధాలు,ద్రవ్యోల్బణం కారణంగా బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా మారడంతో దాని ధరలు గత నెలల్లో గరిష్ట స్థాయికి చేరాయి.అయితే ఇటీవల కొన్నిపరిణామాల వల్ల బంగారం ధరల్లో పతనం కనిపించింది.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,చైనా అధ్యక్షుడుషి జిన్‌పింగ్‌ల సమావేశం వార్తలు వెలువడిన తర్వాత అంతర్జాతీయమార్కెట్లో బంగారం ధరలు క్రమంగా పడిపోయాయి. పెట్టుబడిదారులు లాభాల వసూలు (ప్రాఫిట్ బుకింగ్)చేయడంతో వరుసగా పది రోజులపాటు పసిడిరేట్లు దిగజారాయి.ఈ పతనం కారణంగా దేశీయ మార్కెట్లో కూడా తులం బంగారం ధర రూ.10 వేల వరకు తగ్గింది.కానీ ఈ తగ్గుదల ఎక్కువకాలం నిలవలేదు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తిరిగి అనిశ్చితి నెలకొనడంతో,యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌వడీ రేట్లను తగ్గించడంతో,బంగారానికి మళ్లీ డిమాండ్ పెరిగింది. >>2

## పేదరికాన్ని నిర్మూలించిన టాప్ రాష్ట్రంగా కేరళ



**తిరువనంతపురం,నవంబర్01:** అత్యధిక అక్షరాస్యత రేటుతో దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిన కేరళ రాష్ట్రం,ఇప్పుడు మరో చారిత్రాత్మక ఘనతను సొంతంచేసుకుంది.భారతదేశంలో అత్యంతపేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన మొదటి రాష్ట్రంగా నిలిచిన కేరళఈసాఫల్యంతో మళ్లీదేశదృష్టిని ఆకర్షించింది. ఈ సంతోషకరమైన విషయాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ప్రకటించారు.నవంబర్ 1న జరుపుకునే కేరళ పిరవిసందర్భంగా నిర్వహించిన అసెంబ్లీసమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేరళ రాష్ట్రం పేదరిక నిర్మూలనలో దేశానికి మార్గదర్శకంగా నిలిచింది.ఇది మన సమిష్టి కృషికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ ఘనత కేరళ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించిందని ఆయన అభిప్రాయపడ్డారు.కేరళ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన విషయం తెలిసిందే.గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణాల వరకూ సమానంగా అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది.లైఫ్ మిషన్",కుడుంబశ్రీ"వంటి పథకాలు పేద కుటుంబాల ఆర్థిక,సామాజిక స్థితిని బలోపేతం చేశాయి.కీలక నిర్ణయాలలో పేదరిక నిర్మూలన ఒకటి2021లో 2021లో కొత్త మంత్రిత్వ శాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలలో పేదరిక నిర్మూలన ఒకటి అని ముఖ్యమంత్రి తెలిపారు.శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది అని..దాన్ని ఈనాటికి పూర్తి చేయగలిగామని చెప్పారు.అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ప్రతిపక్షం విజయన్ ప్రకటనలనుశుద్ధ మోసం" అని అభివర్ణించింది. ఇందుకు నిరసనగా సెషన్‌ను బహిష్కరించింది.భారతదేశంలో 100 శాతం అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం,మొదటి డిజిటల్ అక్షరాస్యత, >>2

## 6 ప్రమాదకర కుక్కల జాతులపై నిషేధం



**న్యూఢిల్లీ,నవంబర్01:**దేశవ్యాప్తంగా కుక్కల బెడదతీవ్ర సమస్యగా మారుతోంది.వీధికుక్కలు,పెంపుడు కుక్కలు రెండూప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్నాయి.పలునగరాల్లో వీధుల్లో సంచరించే కుక్కలదాడులు పెరిగిపోవడంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది.చిన్నపిల్లలు, వృద్ధులు,మహిళలు కూడా ఈ దాడులకు గురవుతున్నారు.ఈ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతుండటంతో,దేశవ్యాప్తంగా దీనిపై చర్చ నడుస్తోంది.తాజాగా ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లి,దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలకు కఠిన ఆదేశాలు జారీ అయ్యాయి.సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పలు రాష్ట్రాలు వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి.ఈ క్రమంలో చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది.ప్రజల భద్రత,జంతు సంక్షేమం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని"ది మున్సిపల్ కార్పొరేషన్ చండీగఢ్ పెట్ అండ్ కమ్యూనిటీ డాగ్స్ బై లాస్ 2025" నోటిఫై చేసింది.ఈ కొత్తనిబంధనలు పెంపుడుకుక్కల యజమానులతో పాటు.బ్రీడర్‌లు,పెట్‌షాపులయజమానులు,కమ్యూనిటీ డాగ్ కేర్‌గివర్‌లు అందరికీ వర్తిస్తాయని తేల్చి చెప్పింది.ప్రమాదకరం అని పేర్కొంటూ 6 రకాల శునకాలజాతులపై చండీగఢ్‌మున్సిపల్ కార్పొరేషన్ నిషేధంవిధించింది. అమెరికన్ బుల్‌డాగ్,అమెరికన్ పిట్‌బుల్, బుల్ టెర్రియర్,కేన్ కోర్సో,డోగో అర్జెంటీనో,రోట్‌వీలర్ వంటి ఆరు ప్రమాదకరమైన జాతులను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

## అర్ధరాత్రి ఆమెజాన్ ఉద్యోగులకు లేఆఫ్ మెసేజ్ షాక్




**హైదరాబాద్,నవంబర్01:** ప్రపంచవ్యాప్తంగా వెంటాడుతున్న ఆర్థిక మాంద్యం,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో టాప్ కంపెనీలుతమ ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నది.కంపెనీలకు పెరుగుతున్న ఆర్థిక భారం నుంచి గట్టెక్కేందుకు ఉద్యోగులను తగ్గించుకునే పనిపడ్డాయి.ఉద్యోగులకు జీతాలను ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది.టెక్ ప్రపంచంలో మరోసారి కంపెనీల వర్క్ కల్చర్ పై చర్చ మొదలైంది.కారణం అమెజాన్ ఒక ఉద్యోగికి తెల్లవారుజామున 3గంటలకు పంపిన లేఆఫ్ మెసేజ్! ఆ సమయానికి ఎవరు ఊహించగలరు ఆ సమయానికి ఉద్యోగం పోయిందని మెసేజ్ వస్తుందని?రెడిట్ లో ఈ విషయం బయటకు రావడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది.ఒక యూజర్ సరదాగా ఇలా రాశాడు"3 ఏఎంలో అవుట్ లుక్ పని చేయడం మానేసింది,కానీ లేఆఫ్ మెసేజ్ మాత్రం సమయానికి వచ్చింది. ఎంత కఠినమైన పని!రాత్రివేళలోనే ఉద్యోగం పోయిందని చెప్పేస్తారా?అమెజాన్ నుండి: ఆఫీసుకి రాకముందు మీ పర్సనల్ లేదా వర్క్ ఇమెయిల్, స్పామ్ ఫోల్డర్ తో సహా చెక్ చేయండి.మీ రోల్కు సంబంధించిన సమాచారం అందులో ఉంటుంది ఇది విన్న తర్వాత చాలామంది టెక్ ఉద్యోగులు షాక్ అయ్యారు.ఇప్పుడా?రాత్రివేళలోనే >>2

## గద్వాల జిల్లాలో కలకలం - 50 మంది విద్యార్థులకు అస్వస్థత



**గద్వాల్,నవంబర్01:**జోగులాంబ గద్వాల జిల్లాలో ఆందోళనకరమైన సంఘటన చోటుచేసుకుంది.ఎర్రవల్లి మండలం ధర్మవరంలోని బీసీ బాలుర హాస్టల్‌లో భోజనం చేసిన తర్వాత 50 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.సాయంత్రం భోజనం చేసిన విద్యార్థులు రాత్రి సమయంలో వాంతులు,కడుపునొప్పి,విరోచనాలతో బాధపడడం ప్రారంభించారు.బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలింపువిద్యార్థుల పరిస్థితి గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. స్థానికులు మరియు అధికారులు స్పందించి,బాధితులను మూడు 108 అంబులెన్స్‌లు మరియు ప్రైవేట్ వాహనాల ద్వారా గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటనే చికిత్స ప్రారంభించి,అవసరమైన వైద్య సదుపాయాలను అందించారు.వైద్యుల ప్రకారం విద్యార్థులు సురక్షితంగా ఉన్నారు డాక్టర్లు తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం అన్ని విద్యార్థులు సురక్షితంగా ఉన్నారు.ఏ విద్యార్థికి ప్రాణాపాయం లేదని, అవసరమైన మందులు మరియు వైద్యం అందజేస్తున్నామని వైద్యులు వెల్లడించారు. హాస్టల్‌లో మొత్తం 110 మంది విద్యార్థులు ఉంటుండగా,వారిలో సగానికి పైగా అస్వస్థతకు గురైనట్లు సమాచారం.పునరావృతమవుతున్న హాస్టల్ ఘటనలపై ఆందోళన ప్రభుత్వ హాస్టళ్లలో ఇటువంటి ఫుడ్ పాయిజన్ ఘటనలు కొత్తవి కావు.గతంలోనూ ఇలాంటి సంఘటనలు అనేకసార్లు చోటు చేసుకున్నాయి.ఉన్నతాధికారులు,ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ,హాస్టల్‌సిబ్బందిలో నిర్లక్ష్యంకొనసాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.తల్లిదండ్రులు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యాంకర్ శ్యామల పై కేసు



**విజయవాడ,నవంబర్01:** కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద జరిగిన వేమూరి కావేరి బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని కుదిపేసింది.ఈప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోవడంతో అనేక కుటుంబాలు శోక సంద్రంలో మునిగిపోయాయి. అయితే ఈఘటన అనంతరం సోషల్ మీడియా వేదికల్లో దుష్ప్రచారం జరుగుతోందని పోలీసులు గుర్తించారు.ఈ నేపథ్యంలో కర్నూలు పోలీసులు వైసీపీ అధికార ప్రతినిధి,ప్రముఖ యాంకర్ శ్యామల పై కేసు నమోదు చేశారు.కర్నూలు బస్సు ప్రమాదానికి కల్తీ మద్యం,బెల్టు షాపులు కారణమని వైసీపీ ఆరోపణలు చేసింది. అయితే ఇవి తప్పుడు ఆరోపణలని ప్రభుత్వం చెప్తోంది. ఈ క్రమంలోనే కర్నూలు బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ.కర్నూలు మండలంసోని బి.తాండ్రపాడుకు చెందిన >>2

## వైవి చుట్టూనే కల్తీనెయ్యి కేసు!



**తిరుమల,నవంబర్01:**తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యిసరఫరాచేసిన పాపంలో సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే సమయం ఆసన్నమైంది.ఇందులో ముఖ్యంగా 2022లో అప్పటి టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అక్రమాలు భారీగానే ఉన్నాయని సిబిఐ సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు. ఈ కీలకమైన సంచలన కేసులో వైవి సుబ్బారెడ్డి అంతరంగికుడు వ్యక్తిగత సహాయకుడుగా (పిఎ)గా వ్యవహరించిన కె. చిన్న అప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్‌చ్సి రిమాండ్కు తరలించారు.ఈ కల్తీనెయ్యి గుట్టులో కీలకంగా సిట్ సుబ్బారెడ్డిని భావిస్తోంది.ఇంకా మరింత కీలక సమాచారం సేకరించడానికి అప్పన్నను కస్టడీకి తీసుకునేందుకు సిబిఐ సిట్ అధికారులు నెల్లూరు ఏసిబి కోర్టులో శుక్రవారం కస్టడీ పిటిషన్ దాఖలు చేశారనేది తెలుస్తోంది.న్యాయమూర్తి నేడు విచారణ చేసి కస్టడీకి ఇచ్చే ఆవకాశం ఉందని సిట్ అధికారులు భావిస్తున్నారు.అప్పన్న కస్టడీకి సిట్ పిటిషన్ వైవి సుబ్బారెడ్డికి నోటీసులు సిద్ధం కల్తీ నెయ్యి వ్యవహారంలో 2022లోనే అప్పన్న సుబ్బారెడ్డి వద్ద పనిచేస్తూ భారీగా కుట్రలకు తెరలేపారని, బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్ గ్రిపుడ్స్ తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. అంతేగాక అప్పన్న బ్యాంకు లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు నిల్వ ఉండటం, ఆయన పేరున కొన్ని చోట్ల 14వరకు. స్థలాలు, ప్లాట్లు ఉన్నాయని సిట్ సేకరించిన సమాచారం. ఈ సమాచారంతో మరింత కీలకంగా ఆధారాలు రాబట్టేందుకు మాజీ చైర్మన్, రాజ్యసభసభ్యుడు వైవి సుబ్బారెడ్డికి నోటీసులు జారీచేసి విచారణ చేయాలని సిట్ నిర్ణయించింది. అప్పన్నను కస్టడీకి తీసుకునే ముందు వైవి కి నోటీసలు జారీకానున్నాయి. కల్తీనెయ్యి బాగోతంలో ఇప్పటికే కొనుగోళ్ళ జిఎంను పూర్తిగా విచారణ చేసిన సిట్ ఆ సమాచారంతో సుబ్బారెడ్డిని విచారణ చేయాలని ఏసిబి న్యాయమూర్తికి వివరించినట్లు తెలుస్తోంది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి బాబాయి వైవి సుబ్బారెడ్డిని టిటిడి బోర్డు చైర్మన్గా నియమించింది. 2022లోనూ ఆయనకు మళ్ళీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు.ఆ సమయంలో ఆయన తన అనుచరులకు పెత్తనం >>2

## బంగారం ధరల్లో భారీ మార్పు..తులం ఎంతంటే !!

>> హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారం ధర ఒక్కరోజులోనే రూ.1,650 పెరిగి తులం రూ.1.13 లక్షలకు చేరుకుంది.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,23,280గా ఉంది. మరోవైపు వెండిధర మాత్రం పెద్దగా మారలేదు-కేజీకి రూ.1.65లక్షలవద్దేకొనసాగుతోంది.అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 4003.30 డాలర్ల వద్ద ఉండగా,సిల్వర్ 48.69 డాలర్ల వద్ద స్థిరంగా ఉంది.రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.88.78కు పడిపోవడంతో దిగుమతి ఖర్చులు పెరిగి,దేశీయంగా బంగారం ధరలు మరింత ఎగబాకే అవకాశం ఉంది.దీని ఫలితంగా ఆభరణాల మార్కెట్‌లో మళ్లీ చలనం రావడంతో పాటు,పెట్టుబడిదారుల ఉత్సాహం కూడా పెరిగింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

>> ఈ క్రమంలో పంచాయతీరాజ్ శాఖకు రూ.225 కోట్లు,రోడ్లు మరియు భవనాల శాఖకు రూ.95 కోట్లు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.మొత్తం 46,956 బిల్లుల చెల్లింపులు ఈ విడతలో పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కాంట్రాక్టర్లకు,స్థానిక వ్యాపారులకు ఈ నిధుల విడుదల ఊరటను ఇవ్వనుంది.ప్రజాభవన్‌లో జరిగిన సమీక్షలో మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,"బకాయిలు దశలవారీగా విడుదల అవుతున్నాయి.గత ప్రభుత్వాల కాలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను క్రమంగా పరిష్కరిస్తున్నాం" అని స్పష్టం చేశారు.ఈ చర్యతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో నిధుల ప్రవాహం పెరిగి,గ్రామీణ స్థాయిలో ఆర్థిక చైతన్యం పెరుగుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## యాంకర్ శ్యామల పై కేసు

>> వెనుములయ్య అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగా 27 మందిపై కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు.యాంకర్ శ్యామల (ఆరే శ్యామల),కందుకూరి గోపీకృష్ణ,సీవీ రెడ్డితోపాటు వైసీపీ అధికారిక ఎక్స్ పేజీ నిర్వాహకులు ఉన్నారు.పోలీసుల దర్యాప్తు వాస్తవాలు ఇలా ఉండగా,దీనిని ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ కల్తీ మద్యానికి ముడిపెట్టి ప్రచారం చేశారన్న ఫిర్యాదు మేరకు పోలీసులు తాజాగా యాంకర్ శ్యామల,తదితర వైసీపీ నేతలపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!

>> జస్టిస్ రఘునందనరావు,జస్టిస్ సుభేందులకు అప్పగించారు.తదుపరి రానున్న నెలలో 17వతేదీకి వాయిదా పడింది.140కోట్ల రూపా యలకుపైగా విలువైన ఆస్తులు నిందితుడు పేరున,అతని కుటుం బసభ్యుల పేరున ఉన్నాయనే ఆరోపణలు పిటిషనరేపేర్కొన్నారు.అందులో నిందితుడి నుండి అప్పటి టిటిడి పెద్దలు కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను దేవుడికి విరాళంగా ఇప్పించేయడం వెనుక కుట్ర ఉందనే అంశంపై ఏసిబి ఆరా తీయనుంది.అయితే 2023 ఏప్రిల్లో పరకామణినుండి అతను చేసిన చోరీ కేవలం 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి బోర్డు పెద్దలు తేల్చి కేసును లోక్‌అదాలత్వారా రాజీచేయడం పెద్ద సం చలనం రేకెత్తించింది.తెలంగాణ కేబినెట్‌లో త్వరలో భారీ మార్పులు పరకామణి కేసులో రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు!హైకోర్టు ఆదేశాలపై సిఐడి, ఏసిబి సంయుక్త విచారణకు రంగం సిద్ధంఈ కేసులో శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించి,పిటిషన్ వేయడంతో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఐదురోజుల క్రిందట నిందితుడు ఆస్తులు ఎంత మేరకు విలు వచేస్తాయనే అంశంపై విచారణ చేయాలని ఏసిబి డిజికి ఆదేశాలతో ఇప్పుడు రంగంలోకి దిగుతున్నారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన అతుల్సింగ్ శ్రీవారిదర్శనా నంతరం తిరుపతికి ఏసిబి కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఏసిబి అధికారులతో టిటిడిలో పరకామణిలో వ్యవహారంపై ఆరాతీసినట్లు సమాచారం. అక్కడ రోజువారీగా జరిగే కరెన్సీ నోట్లు,చిల్లర నాణేలు లెక్కింపు ప్రక్రియపై పరిశీలించి తదుపరి 2023 ఏప్రిల్లో ఏం జరిగింది,ఎలా దొంగతనం చేశాడనే కోణంలో ఎంతకాలంగా అతను పరకామణిలో పనిచేశాడనే విషయాలపై తొలినుండి విచారణ చేపట్టి ఆస్తులు కూడబెట్టిన అంశంపై ఏసిబి రంగంలోకి దిగనుంది.ఇంకా అతని బ్యాంకు ఖాతాల లావా దేవీలుపై కూడా సమాచారం సేకరించే అవకాశం లేకపోలేదననేది తెలుస్తోంది. 2023 ఏప్రిల్ నెలలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ పటు బడిన రవికుమార్ పై తిరుమల వన్టౌన్ పోలీ సులు 24/2023లోనే కేసు కూడా నమోదు చేశారు. తరువాత సమగ్ర విచారణ చేయాల్సిన పోలీసులను టిటిడి పెద్దలు ఎవరు నీరుగార్చేలా ప్రోద్భలం చేశారనేది పూర్తిస్థాయి విచారణ తరువాత డిసెంబర్ 2వతేదీకి సిఐడి డిజి, ఏసిబి డిజి అందించే సీల్డ్కవర్ నివేదికల్లో వెల్లడికానుంది.ఇదిలా ఉండగా ఇప్పటికే పరకా మణి కేసుకు సంబంధించి గతంలోనే హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ రెండువారాల క్రిందట తిరుమలకు చేరుకునితిరుమలపోలీసులనుండిపరకామణిచోరీకేసుకుసంబంధించిరికార్డులను,సిడిలను,ఫైళ్ళను,సిసికెమె ఎరా ఫుటేజీలను స్వాధీనం చేసుకుని న్యాయమూర్తి ముందుంచిన విషయం తెలిసిందే.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసు కున్న పరిణామాలపై,లోక్అదాలత్లో రాజీ చేసుకోవడం వరకు అన్ని కోణాల్లోనూ చివరకు లోక్అదాలత్ న్యాయమూర్తి అంశంపై కూడా పూర్తిస్థాయిలో విచారణ జరగనుండటంతో ఎక్క డకు దారితీస్తుందనేది హాట్టాపిక్గా మారింది.

## గీత దాటితే వేటు తథ్యం

>> ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు.ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం.అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికా న్ఫరెన్స్ అందరిని కలపాలని ఆజ్ఞాపించారు.తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివా సరావుకు ఆదేశాలు జారీ చేశారు.పార్టీ కేడర్ ఎంపవర్మెంట్‌పై పూర్తి స్థాయి చర్చ చంద్రబాబు దృష్టి ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా లేదా? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కేడర్, ఎమ్మెల్యేలు క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉంది. పార్టీ కేడర్కు క్షేత్రస్థాయిలో వాస్త వాలు బాగా తెలుస్తాయి.పార్టీ సిద్ధాంతాలుపై అవగాహనలేని వారికి టిక్కెట్లు ఇవ్వడం పొర పాటు. ప్రస్తుతం జరుగుతున్న గొడవలకు ఇదే ప్రధాన కారణమేమోనని అనిపిస్తుంది.వ్యక్తిగత ఇమేజ్ కోసం అందరూ కొందరు పాకులాడుతున్నారు.వ్యక్తిగత ఇమేజ్ కోసం ప్రయత్నం చేస్తే వాళ్ల వెళ్లి వ్యక్తిగతంగా పోటీ చేస్తే బాగుంటుంది.ఎవరూ రిలీజియస్ సెంటిమెంట్లను టచ్ చేయొద్దు. ఒక ఎమ్మెల్యేగా ఒక మాట మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. పార్టీ కేడర్ ఎంపవర్మెంట్పై పూర్తి స్థాయి చర్చ ఉంది.వాళ్లకు ఎటువంటి శిక్షణ ఇవ్వాలనే అంశంపై చర్చించాం.రాజకీయం డబ్బులు సంపాదించడం కోసం అనే భావన నుంచి నేతలు బయటకు రావాలి అని సూచిం చారు.సంపాదనకు వేరే మార్గాలు చూసుకోవాలి.కొంతమంది లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు.ఆ వ్యాపారం ద్వారా వచ్చే డబ్బు ఎప్పుడూ నిలబడదు. ఎన్నికల ముందు రూ.4వేల పెన్షన్ ఇస్తామని చెప్పాను.అందుకనే నేను పార్టీ వాళ్లను సచివాలయ సిబ్బందితో వెళ్లి పక్కన నుంచొని ఉండమని చెప్పాను.పార్టీ ఓనర్ షిప్ తీసుకోవాలి.పార్టీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదు.ఎప్పుడు అధికారంలో ఉంటుంది అని ధీమా వ్యక్తం చేశారు.

## పేదరికాన్ని నిర్మూలించిన టాప్ రాష్ట్రంగా కేరళ

>> పూర్తిగా విద్యుదీకరణ చెందిన రాష్ట్రం అయిన కేరళలో ప్రభుత్వం.పేదరికం నుండి తమ ప్రజలను బయటపడేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టింది.1,000 కోట్ల రూపాయల పెట్టుబడితో రాష్ట్ర ప్రభుత్వం 20,648 కుటుంబాలకు రోజువారీ ఆహారాన్ని అందించింది.వారిలో 2,210 మందికి వేడి భోజనం,85,721 మందికి అవసరమైన చికిత్స,మందులు..దాంతో పాటూ వేలాది మందికి గృహాలను కూడా నిర్మించి ఇచ్చింది.అంతేకాకుండా,21,263 మందికి రేషన్ కార్డులు,ఆధార్,పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మొదటిసారిగా లభించాయని సీఎం విజయన్ తెలిపారు.

## అర్ధరాత్రి ఆమెజాన్ ఉద్యోగులకు లేఆఫ్ మెసేజ్ షాక్

>> ఉద్యోగం పోయిందని చెప్పేస్తారా?అని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడూ డెడ్ లైన్లు, రాత్రి మీటింగ్స్,నిద్ర లేకుండా పని చేసే టెక్ ఉద్యోగులకు ఇప్పుడు లేఆఫ్ మెసెజ్ కూడా రాత్రి రావడం కొత్త ఆందోళనగా మారింది.చివరికి నాకు శాంతి దొరికింది ఓ మాజీ ఎఫ్ ఎఎన్ జి(ఫేస్బుక్,ఆపిల్,అమెజాన్,గూగుల్) ఉద్యోగి తన అనుభవం షేర్ చేస్తూ భావోద్వేగంగా రాశాడు.టెక్ ప్రపంచం నుంచి బయటకు రావడం, అది నా ఇష్టంతోనా లేక లేఆఫ్ కారణంగానా,కానీ చివరికి నాకు శాంతి దొరికింది. ఆయన ఇలా చెప్పారు.తన స్నేహితుడు స్వచ్ఛందంగా,రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోయాడు.వీసా భయం,భవిష్యత్తుపై అనిశ్చితి ఉన్నప్పటికీ,ఇప్పుడైనా ఊపిరి పీల్చగలుగుతున్నాను, మళ్లీ సరిగ్గా నిద్రపోగలుగుతున్నాన్న అని రాశాడు.సాంకేతికత విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమెజాన్ ఈ వారం వరకు సుమారు 14,000 ఉద్యోగులను తొలగించింది. కంపెనీ వ్యక్తుల అనుభవం,సాంకేతికత విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గాలెట్టి ఒక బ్లాగ్ లో ఈ విషయాన్ని తెలిపారు.ఆమె చాలా చెప్పారు.ఈ తగ్గింపులు మా కంపెనీని మరింత బలంగా,సమర్థవంతంగా మార్చేందుకు చేస్తున్నాం.అనవసరమైన లేయర్లు తగ్గించి, కస్టమర్ల ప్రస్తుత,భవిష్యత అవసరాలపై దృష్టి పెడుతున్నాం అని ఆమె పేర్కొన్నారు.

## వైవి చుట్టూనే కల్తీనెయ్యి కేసు!

>> ఇచ్చారనేది సిబిఐ సేకరించిన సమాచారం.2020నుండే ఎండి నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని చివరకు కల్తీనెయ్యి పంపిన కేసు విచారణలో కీలక పరిణామాలు ఇప్పుడు చోటుచేసుకుంటున్నాయి. కల్తీనెయ్యి పాపంలో అసలు సూత్రధారులు ఎవరున్నారనే విషయం ఇప్పుడు తేల్చేపనిలో నిమగ్నమైంది.టీటీడీ వర్గాలు కూడా ఈ అంశంపై స్పష్టతనిచ్చాయి.తిరుమల లడ్డూ ధరలపై ఎటువంటి మార్పు ప్రతిపాదన లేదు. ప్రసాదం తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని పేర్కొన్నాయి.

# విజయవాడ పశ్చిమ బైపాస్ రెడి



**విజయవాడ,నవంబర్01:**విజయవాడ పశ్చిమ బైపాస్ (ప్యాకేజీ3)లో కొన్ని నెలలుగా కొనసాగుతున్న విద్యుత్ హైటెన్షన్ వైర్ల అలైన్మెంట్ వివాదానికి హైకోర్టు తీర్పుతో స్పష్టత లభించింది. హైకోర్టు ఆదేశాలతో పశ్చిమ బైపాస్ రహదారి త్వరలో వాహనాల రాకపోకలకు సిద్ధమవుతున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి.జక్కంపూడి,అంబాపురం ప్రాంతాల్లోని ఆరు టవర్ల విషయంలో పాత అలైన్మెంట్ ప్రకారమే టవర్లను ఉంచి,వాటి ఎత్తును పెంచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ తీర్పుతో రైతులు,ఎన్హెచ్ఎఐ మధ్య వివాదానికి తెరపడే అవకాశం కనిపిస్తోంది.చినఆవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు ఇన్నపశ్చిమ బైపాస్ రహదారి ప్యాకేజీ 3లో జక్కంపూడి, అంబాపురం,నున్న పరిధిలో మొత్తం 8 విద్యుత్ టవర్లు ఉన్నాయి.ప్రస్తుతం ఇవిరోడ్డు ఉపరితలం నుంచి 9 మీటర్ల ఎత్తులో ఉన్నాయి.ఎన్హెచ్ఎఐ,ల్యాంకో పవర్ ప్రాజెక్ట్ సంస్థలు ఈ ఎవర్లను తొలగించి కొత్త అలైన్మెంట్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి.అయితే, దీనికి వ్యతిరేకంగా జక్కంపూడి. అంబాపురంలోని 24 మంది రైతులు,నున్నలోని 8 మంది రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పాత అలైన్మెంట్ని కొనసాగిస్తూ వైర్ల ఎత్తును పెంచాలని డిమాండ్ చేశారు.హైకోర్టు తీర్పుతో పశ్చిమ బైపాస్ ప్రాజెక్టుకు వేగం వచ్చింది.ఈ నేపథ్యంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పాత మార్గం ప్రకారమే టవర్ల ఎత్తును రోడ్డుపైనుంచి కనీసం 14 మీటర్లకు పెంచాలని స్పష్టమైన తీర్పుఇచ్చారు.రైతులు తమ ఆవేదనను ప్రధాని కార్యాలయం,కేంద్ర రహదారుల శాఖ మంత్రికి కూడా తెలియజేశారు. వారి విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా ప్రాజెక్టు కొనసాగించేలా నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ప్యాకేజీ3లో పనులు దాదాపు పూర్తి కావొచ్చే దశలో ఉన్నాయి. విద్యుత్ వైర్ల ఎత్తుపై తలెత్తిన వివాదం కారణంగా రహదారిని వాడుకలోకి తీసుకురాలేక పోయారు.నున్నలో కూడా ఇలాంటి పరిస్థితులు నెల కొన్నప్పటికీ, అక్కడ పెద్దగా అడ్డంకులు లేనందున అదే విధమైన తీర్పు వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.రాబోయే పది రోజుల్లో నున్న టవర్ల విషయంలోనూ కోర్టు తీర్పు వెలువడే అవకాశం ఉంది.ఈ వివాదం పరిష్కారం అవగానే పశ్చిమ బైపాస్ రహదారి పూర్తిస్థాయిలో ప్రయాణానికి సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు.విజయవాడ నగర రవాణాకు ఈ మార్గం కొత్త ఊపిరినిచ్చేలా మారనుంది.ప్రభుత్వ చొరవతోనే పరిష్కారం సాధ్యమైంది.పశ్చిమ బైపాస్ ప్రాజెక్టు ఆలస్యానికి కారణమైన ఈ టవర్ల వివాదం పరిష్కార దిశగా సాగడానికి కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది.ప్రజాప్రతినిధులు నిత్యం కేంద్రంలో,రైతులతో సంప్రదింపులు జరిపారు.ఇందుకోసం ప్రత్యేకంగా ఎంపీ శివనాథ్,ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్,ప్రిన్సి వల్ సెక్రటరీ కాంతిలాల్ దండే,కలెక్టర్ లక్ష్మీశన్లతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీ రైతులు,ఎన్హెచ్ఎఐ,పవర్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి తగిన పరిష్కారం సూచించింది.ఎన్హెచ్ఎఐ కూడా సానుకూలంగా స్పందించడంతో,ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయి.దీంతో ప్రస్తుతం పశ్చిమ బైపాస్పూర్తిదిశగాపడుతున్నాయి.

## తెలంగాణ కేబినెట్‌లో త్వరలో భారీ మార్పులు



**హైదరాబాద్,నవంబర్01:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలోనే మంత్రివర్గంలో భారీమార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో,కొన్ని శాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోందని సమాచారం.ఈ క్రమంలో,ముఖ్యమంత్రి కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.పాత మంత్రులకు షాక్-కొత్తవారికి అవకాశం అధిష్ఠానం సమీక్షా నివేదికల ఆధారంగా పనితీరు తక్కువగా ఉన్న మంత్రులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.కేబినెట్‌లో ఐదుగురు మంత్రుల తీరుపై పార్టీ హైకమాండ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇవ్వడమే కాకుండా,కొన్ని శాఖల్లోనూమార్పులు చేయనున్నట్లు సమాచారం.డిసెంబర్ లేదా జనవరిలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ మంత్రివర్గ ప్రక్షాళనకు డిసెంబర్ లేదా జనవరి నెలలో ముహూర్తం నిర్ణయించనున్నారని సమాచారం.ఇటీవల కేబినెట్‌లో చేరిన కొత్త మంత్రులు మాత్రం ఈ మార్పుల ప్రభావం నుంచి తప్పించుకునే అవకాశం ఉంది.ప్రక్షాళన వెనుక ఉద్దేశ్యం-పాలనలో మెరుగులు,ప్రజల్లో విశ్వాసంఈ మార్పుల ప్రధాన లక్ష్యం పాలనను మరింత సమర్థవంతంగా చేయడం,ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచడం, అలాగే రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీని బలోపేతం చేయడం అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మంత్రుల పనితీరు ఆధారంగా తీసుకోబోయే ఈ కీలక నిర్ణయం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## భారత్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం-ఏడాదిలో 17 లక్షల మరణాలు



**న్యూఢిల్లీ,నవంబర్ 01:**భారత్‌లో వాయు కాలుష్యం మరింత తీవ్రమవుతూ ప్రజారోగ్యానికి ప్రధానసవాలుగా మారింది.ప్రభుత్వ చర్యలున్నప్పటికీ,విష పూరిత గాలి కారణంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది.లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" విడుదల చేసిన నివేదిక ప్రకారం,2022లో ఒక్క ఏడాదిలోనే 17 లక్షల మందికి పైగా భారతీయులు వాయు కాలుష్యం కారణంగా మరణించారు.2010తో పోలిస్తే ఈ సంఖ్య 38పెరిగిందని తేలింది.నిపుణుల హెచ్చరిక - వాతావరణ సంక్షోభమే ఆరోగ్య సంక్షోభం ఈ నివేదికను 71 అంతర్జాతీయ విద్యాసంస్థలు,ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థల 128 మంది నిపుణులు కలిసి రూపొందించారు.ఇందులో శిలాజ ఇంధనాలపై అధిక ఆధారపడటం,వాతావరణ మార్పుల నియంత్రణలో విఫలమవడం ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ,వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే.ఉష్ణోగ్రత ప్రతి డిగ్రీ పెరిగినా ప్రజల ప్రాణాలకు ప్రమాదమే.కానీ,సరైన చర్యలు తీసుకుంటే స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకర ఆహారం, మెరుగైన వైద్య వ్యవస్థలతో కోట్లాది ప్రాణాలను కాపాడవచ్చు" అని హెచ్చరించారు.అటవీ నష్టం, పట్టణ పచ్చదనం తగ్గుదల లాన్సెట్ నివేదిక ప్రకారం, 2001 నుండి 2023 వరకు భారత్‌లో 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమి నష్టపోయింది.కేవలం 2023 సంవత్సరంలోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం గత దశాబ్దంలో 3.6 తగ్గినట్లు నివేదిక పేర్కొంది.ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరింది.శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య 15 పెరిగిందని వైద్య నిపుణులు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు,వృద్ధులు గొంతు మంట,తలనొప్పి,అలసట వంటి సమస్యలతో బాధపడుతున్నారు.వైద్యుల ఆందోళన - దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.అపోలో ఆసుపత్రికి చెందిన డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ,గాలిలోని విషపూరిత కణాలు క్యాన్సర్,గుండె సంబంధిత వ్యాధులు,ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తున్నాయి.గత నెలల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది,చికిత్సకు ఎక్కువ సమయం పడుతోంది"అని పేర్కొన్నారు.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గణాంకాల ప్రకారం,గత వారం ఢిల్లీలో 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటరుకు 488 మైక్రోగ్రాములకు చేరింది,ఇది గతఐదేళ్లలో అత్యధిక స్థాయి.

## మహిళను కిరాతకంగా హత్య చేసిన దుండగులు



**నిజామాబాద్,నవంబర్01:**నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ఫకీరా బాద్ మిట్టాపూర్ శివారులో జరిగిన ఘోర ఘటన స్థానికులను షాక్‌కు గురిచేసింది.బాసర ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని మహిళ మృతదేహం మొండెం మాత్రమే మిగిలి ఉండటంతో తీవ్ర కలకలం రేగింది. దుండగులు ఆ మహిళను అమానుషంగా హత్యచేసినట్లు పోలీసులు ప్రాథ మిక దర్యాప్తులో గుర్తించారు.ఆమె తలను మొండెం నుంచి వేరు చేయడమే కాకుండా,ఒకచేయి,మరో చేతి వేళ్లను కూడా నరికి వేశారు.శవం నగ్న స్థితిలో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.మొండెం నుంచి తలను వేరు చేసిన నరరూప రాక్షసులు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని,క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ సాయంతో ఆధారాల సేకరణ ప్రారంభించారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి,విచారణను వేగవంతం చేయాలని సూచించారు. మృతురాలిని గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇక నెలరోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో మరో ఇద్దరు మహిళలు హత్యకు గురికావడంతో ప్రజల్లో భయం నెలకొంది. వరుస ఘటనలు జరుగుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, నిందితులను వెంటనే పట్టుకుని కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీకాకుళం ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిదిమంది మృతి



**శ్రీకాకుళం,నవంబర్01:**శ్రీకాకుళంజిల్లా కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద తొక్కిసలాట జరిగి 9 మంది మరణించారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో వైష్ణవ ఆరాధన కోసం భక్తులు అంచనాలకు మించి తరలి రావడంతో ఈ దుర్ఘటన సంభవించిందని స్థానికులు తెలిపారు.ఈ విషాదంలో పలువురు గాయపడగా మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాఢ సంతాపం తెలిపారు.ఆయన తన ట్వీట్‌లో ఈ విధంగా పేర్కొన్నారు.కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరమని దిలీ చంద్రబాబు పేర్కొన్నారు.ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అటు మంత్రి లోకేశ్ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గాయపడ్డ వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందని చెప్పారు.శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.రేయిలింగ్ ఊడిపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.కాగా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలిసినప్పటికీ ఆలయ అధికారులు సరైన చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి తెలియాల్సి ఉంది.

## ఉప్పెనై ఎగసిన బీరా 91 కంపెనీ.. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం.



**న్యూఢిల్లీ,నవంబర్01:** భారతదేశంలోనిప్రముఖ క్రాఫ్ట్ బీరు తయారీ సంస్థ బీరా ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు దేశ ఈరు మార్కెట్లో ట్రెండ్ సెటర్ గా నిలిచిన ఈకంపెనీ ఇప్పుడు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేనిస్థితికి చేరింది.అనేకమంది ఉద్యోగులు కంపెనీ గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు.91 మాతృసంస్థ బి9 బెవరేజెస్ లిమిటెడ్‌లోని 250మందికి పైగా ప్రస్తుత,మాజీ ఉద్యోగులు,ప్రభుత్వఅధికారులు,పెట్టుబడిదారు లకు లేఖ రాశారు.సీఈవో రాజీనామాకు డిమాండ్ నెలల తరబడి జీతాలు చెల్లించకపోవ డం,పన్ను మినహాయింపులు చేసిన జమ చేయకపోవడం,పీఎఫ్,గ్రాట్యుటీ చెల్లింపులు జరగకపోవడం వంటి అంశాలనుప్రస్తావించారు. దీంతో సంస్థ వ్యవస్థాపకుడు సిఈవో అంకుర్ జైన్ రాజీనామా చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.వారు ఈ సంక్షోభాన్ని కేవలండబ్బు సమస్యగా కాకుండా,నమ్మక సంక్షోభంగా వర్ణిస్తున్నారు.బీరా 91 యాజమాన్యం లోని ది బీర్ కేఫ్ అనే ప్రముఖ పబ్ చైన్ ను పెట్టు బడిదారులు స్వాధీనం చేసుకోవడం.దీనికి ప్రధాన కారణం బీరా 91 ఆ వ్యాపారంపై తీసుకున్న రుణాన్ని చెల్లించలేకపోవడం. ప్రస్తుతం ఈ వ్యవహారం ఢిల్లీ హైకోర్టులో కొనసాగుతోంది.బి9 బెవరేజెస్ తన పేరును 2023 చివరలో ప్రైవేట్ లిమిటెడ్ నుంచి లిమిటెడ్గా మార్చుకుంది.మద్యం రంగంలో కంపెనీ పేరు మారినప్పుడు మద్యం లైసెన్సులు తిరిగి దరఖాస్తు చేయాల్సి వస్తుంది.ఈ అనుమతులు నెలల తరబడిలభించకపోవడంతో కంపెనీ ఉత్పత్తి చేసిన బీరు అమ్మలేని పరిస్థితి. దాదాను రూ.80 కోట్ల విలువైన బీరు స్టాక్ గిడ్డంగులలో నిలిచిపోయింది.దీనివల్ల వ్యాపారం కుదేలయింది.2024లో రూ.638కోట్లఆదాయం కోల్పోయింది.ప్రస్తుతం మొత్తం నష్టాలు రూ.1,900కోట్లకు పడిపోయింది.దీంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది.యువతలో ఎంతో ఆదరణ పొందిన క్రాఫ్ట్ బీర్ బ్రాండ్ బీరా 91 ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో ఉంది.కంపెనీ పేరులో చేసిన ఒక చిన్నమార్పు ఆబ్రాండ్ పతనానికి కారణమైంది. పేరుమార్పుతో అమ్మకాలుపూర్తిగా నిలిచిపోయాయి.దాంతో నష్టాలు భారీగా పెరిగాయి.




వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

## తనను దేశద్రోహి అనడంపై కిషన్ రెడ్డి కి కౌంటర్ ఇచ్చిన అజారుద్దీన్



**హైదరాబాద్, నవంబర్01:**తనను దేశద్రోహి"అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించడంపై తెలంగాణ మంత్రి,భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు.ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈరోజు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన అజారుద్దీన్,బీజేపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.పాత ఆరోపణలు,రాజకీయ లక్ష్యాలు దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో వచ్చిన మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు.అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు.ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆయన ఆరోపించారు.క్రికెట్ పరిజ్ఞానంపై ప్రశ్నా కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసు?అని అజారుద్దీన్ ప్రశ్నించారు.ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?అంటూ ఘాటుగా విమర్శించారు.తన మంత్రిపదవి కేవలంఆరునెలలపాటేనని,త్వరలో ఎమ్మెల్సీ కాలేరని వస్తున్న విమర్శలపైనాఆయన స్పందించారు.ఈ విమర్శలన్నింటికీ సరైనసమాధానం చెబుతుందని అజారుద్దీన్ పేర్కొన్నారు.

## సుప్రీం కోర్టు కీలక తీర్పు - ప్రేమతో జరిగిన నేరమని పేర్కొంది




**న్యూఢిల్లీ, నవంబర్ 01:**సుప్రీం కోర్టు తాజాగా ఒక ప్రముఖ పోక్సో కేసులో సంచలనాత్మక తీర్పుఇచ్చింది.తమిళనాడుకు చెందిన కృపాకరన్ అనే వ్యక్తి 2017లో ఒక బాలికపై లైంగికదాడి చేశాడని ఆరోపణలతో కేసు నమోదైంది.కింది కోర్టు అతడిని దోషిగా తేల్చి 10 ఏళ్ల జైలుశిక్ష విధించగా,ఆ తీర్పును మద్రాస్ హైకోర్టు కూడా సమర్థించింది.అయితే,కృపాకరన్ సుప్రీం కోర్టును ఆశ్రయించాడు.తాను బాధితురాలిని ప్రేమించి,ఆమెను తరువాత పెళ్లిచేసుకున్నానని, ఇప్పుడు వారిద్దరికీ బిడ్డ పుట్టి సంతోషంగా జీవిస్తున్నామని వాదించాడు.ప్రేమ సంబంధం ఆధారంగా తీర్పు రద్దు దీన్ని పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు,ఇది కామప్రేరిత నేరం కాదు, ప్రేమతో జరిగిన సంబంధం"అని వ్యాఖ్యానించింది.అందువల్ల కిందస్థాయి కోర్టులు విధించిన శిక్షను రద్దు చేసింది.అయితే,కోర్టు ఈ తీర్పు ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వర్తిస్తుందని,ఇలాంటి తీర్పును ఇతర కేసులకు సాధారణంగా వర్తింపజేయరాదని స్పష్టం చేసింది.ఈ తీర్పు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది.న్యాయ నిపుణులు,మహిళా సంఘాలు, బాలల హక్కుల సంస్థలు ఈ నిర్ణయంపై విభిన్నఅభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి.కొందరు దీనినిన్యాయం యొక్క మానవీయ కోణం"గా చూస్తుండగా,మరికొందరు ఇది పోక్సో చట్ట ఉద్దేశాన్నిబలహీనపరుస్తుందనిపేర్కొంటున్నారు.

## 13 జిల్లాలకు ఆర్టీజీఎస్ సెంటర్లు.




**విజయవాడ, నవంబర్01:**మొంథా తుఫాను అనుభవం తర్వాత,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్‌సొసైటీ (ఆర్టీజీఎస్)సాంకేతికతను మరింత బలోపేతం చేస్తోంది.విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి, ప్రాణనష్టాన్ని నివారించడానికి ఈ వ్యవస్థను కీలకకేంద్రంగా మార్చాలని లక్ష్యంగాపెట్టుకుంది. దీనిలో భాగంగా,రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది.ఈ ప్రాజెక్టులను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్రస్థాయి కేంద్రం,సేవలురాష్ట్ర ఆర్టీజీఎస్‌కేంద్రాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సచివాలయం సమీపంలో ఒక మల్టీపర్పస్ భవనాన్ని దీనికోసం నిర్మిస్తున్నారు.ఈ కేంద్రం ద్వారా ఆర్టీజీఎస్ సేవలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.వాట్సాప్ గవర్నెన్స్: ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు750 రకాల సేవలను అందుబాటులోకి తెచ్చింది.అవేర్ 2.0:ఇస్రో సంస్థ సహకారంతో "అవేర్2.0 అనే కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీనిద్వారా శాటిలైట్‌ల సహాయంతో వాతావరణానికి సంబంధించిన సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చు.డేటాలేక్:అన్ని ప్రభుత్వశాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఒకేచోటభద్రపరిచేందుకుడేటాలేక్‌అనేవ్యవస్థనుపఏర్పాటుచేస్తోంది.

## మాస్ జాతర బాక్సాఫీస్ వద్ద మొదటి రోజే కేవలం




**టాలీవుడ్, నవంబర్01:**మాస్ జాతర బాక్సాఫీస్ కలెక్షన్ డే 1-నిరాశ కలిగించిన ప్రారంభం,రవితేజ 75వ చిత్రంగా ఎంతో ఆసక్తి రేపిన మాస్ జాతర మొదటిరోజు బాక్సాఫీస్ వద్ద నిరాశాజనకంగా ప్రారంభమైంది.భాను బోగవరపు దర్శకత్వంలో వచ్చిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఓపెనింగ్ డేలో కేవలం2 కోట్లు (ఇండియా నెట్) మాత్రమే వసూలు చేసింది.సక్నిల్క్ డాట్ కామ్ తెలిపిన సమాచారం ప్రకారం,ఇది అభిమానులు మరియు ట్రేడ్ వర్గాలు ఊహించినదానికంటే చాలా తక్కువ.సుమారు 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం, రవితేజ ముందస్తు చిత్రమైన మిస్టర్ బచ్చన్తో పోల్చుకుంటే చాలా వెనుకబడింది. మిస్టర్ బచ్చన్ విడుదల రోజే 5.3 కోట్లు వసూలు చేసింది.శ్రీలీల జోడిగా నటించిన ఈ సినిమా, రవితేజ కెరీర్‌లో 75వ మైలురాయిగా ఉండడంతో పెద్ద ఎత్తున మాస్ ఫెస్టివల్‌లా జరుపుకుంటారని భావించారు.కానీ మొదటి రోజు కలెక్షన్లు మాత్రం ఆ అంచనాలను అందుకోలేకపోయాయి.ప్రేక్షకుల స్పందన ఎలా ఉంది? సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ రివ్యూలలో ప్రేక్షకుల స్పందన మిక్స్‌డ్ టు నెగటివ్‌గా కనిపిస్తోంది.కొందరు ఒకసారి చూడవచ్చు కానీ చాలా సాధారణ కమర్షియల్ సినిమా మాత్రమే"అని పేర్కొన్నారు.పాటల టైమింగ్, కథ పాతబస్తీ ఫార్ములాల మాదిరిగానే ఉందని విమర్శించారు.మరికొందరు "కంటెంట్‌తో సినిమాలు రావాలి కానీ ఇప్పుడు ప్రేక్షకుల్ని మెప్పించడానికే సినిమాలు తీస్తున్నారు. మాస్ జాతర అనేది పది పాత మాస్ సినిమాల మిశ్రమం లాంటిది,కానీ కథలో బలమేమీ కనిపించలేదు"అని వ్యాఖ్యానించారు. మరికొందరు మంచి కోణంలో చూస్తూ "రూటీన్ మాస్ ఎంటర్‌టైనర్,రవితేజ నటన బాగానే ఉన్నా ఈ స్థాయి మైలురాయికి బలమైన స్క్రిప్ట్ కావాలి" అని అభిప్రాయపడ్డారు.ఇంకా కొందరు తీవ్రంగా విమర్శిస్తూ "పాత శైలిలో తీసిన, కట్టుకథల మాదిరి సినిమా. కామెడీ ట్రాక్‌లుకూడా బలహీనంగా ఉన్నాయి"అని చెప్పారు.రవితేజ ఎనర్జీ,తెరమీద ఆయన ప్రెజెన్స్ చిత్రానికి ప్లస్ అయినా,కంటెంట్ పరంగా ప్రేక్షకులను కనెక్ట్ చేయడంలో సినిమా విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.మొదటి రోజు ఈ బలహీన ప్రారంభం తర్వాత, వీకెండ్ కలెక్షన్లు ఎలా ఉంటాయో చూడాలి.మంచి వర్డ్ ఆఫ్ మోత్ లేకపోతే, ఈ చిత్రం రవితేజ కెరీర్‌లో కోల్పోయిన అవకాశంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## రీరిలీజ్‌తో రికార్డులు తిరగరాసిన బాహుబలి




**టాలీవుడ్, నవంబర్01:**ఎస్.ఎస్.రాజమౌళి రూపొందించిన బాహుబలి సిరీస్‌ను కొత్తగా బాహుబలి: దిఎపిక్ పేరుతోమరోసారి థియేటర్లలో విడుదలచేశారు.బాహుబలి: ది బిగినింగ్ మరియు బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలను కలిపి, నూతన సాంకేతికతతో రీఎడిట్ చేసి సుమారు నాలుగు గంటల నిడివితో ఈ మాస్టర్ కట్‌ను అక్టోబర్ 31న విడుదలచేశారు.విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ.10 కోట్లకు పైగా వసూలు కావడంతో ప్రేక్షకుల్లో ఉత్సాహం స్పష్టంగాకనిపించింది.బాక్సాఫీస్ డే 1 రిపోర్ట్:ఇండస్ట్రీ ట్రాకర్ సాక్‌నిల్క్ ప్రకారం:బాహుబలి:ది ఎపిక్ భారత దేశంలోనే మొదటి రోజున 10 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.ఇది విజయ్ నటించిన ఘిల్లి (4.87 కోట్లు) మరియు మహేష్ బాబు ఖలేజా (5.75 కోట్లు) వంటి రీరిలీజ్ చిత్రాల రికార్డులను దాటింది.తెలుగు రాష్ట్రాల్లో సగటుగా 63 ఆక్యుపెన్సీ,హైదరాబాద్‌లో అయితే 426 షోలలో దాదాపు 69 సీట్లు నిండాయి.ప్రపంచవ్యాప్తంగా స్పందన:గ్లోబల్ లెవెల్‌లో కూడా భారీ స్పందన కనిపించింది:మొత్తం 1,150 స్క్రీన్‌లలో రీరిలీజ్ జరిగింది. అమెరికాలో 400,యుకే ఐర్లాండ్‌లో 210 స్క్రీన్‌లు ఈ చిత్రం ప్రదర్శిస్తున్నాయి.యూఏఈ,ఆస్ట్రేలియా,ఏషియా దేశాల ప్రేక్షకులుకూడా ఉత్సాహంగా థియేటర్లకు వెళ్తున్నారు.ఎందుకుఈ వెర్షన్ స్పెషల్?:ఒరిజినల్ ఫైట్ సీన్స్‌కు కొత్తవిజువల్ ఎఫెక్ట్స్‌అప్ గ్రేడ్‌చేయబడిన సౌండ్‌మరియు కలర్‌గ్రేడింగ్ ప్రేక్షకులకు మరింత గ్రాండ్ అనుభూతి ఇచ్చే నాలుగు గంటల మాస్టర్ ఎడిట్ తారాగణం కథ సారాంశం ఈ చిత్రంలో ప్రభాస్, రానా దగ్గుబాటి,అనుష్క శెట్టి,తమన్నాభాటియాప్రధానపాత్రల్లోకనిపిస్తారు.సత్యరాజ్,నాసర్,రమ్యకృష్ణ కీలకపాత్రలు పోషించారు.మహిష్మతి పోరు,అమరేంద్ర బాహుబలి ఎదుగుదల ఈ వెర్షన్‌లో మరింత ప్రభావవంతంగా చూపించారు.

## చంపుతామంటూ నటుడు, బీజేపీ ఎంపీ రవి కిషన్‌కు బెదిరింపులు



**న్యూఢిల్లీ, నవంబర్ 01:**గోరఖ్‌పూర్ లో ప్రముఖ భోజ్‌పురి నటుడు,బీజేపీ ఎంపీ రవి కిషన్‌కు హత్య బెదిరింపులు వచ్చాయి.ఈ హత్య బెదిరింపు దేశ రాజకీయాల్లో కలకలం సృష్టించింది.ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మరీ.ఎంపీ తమవర్గాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించాడు. అంతటితో ఆగకుండా ఆయన్ని చంపేస్తానని బెదిరించాడు.ఈ ఘటనపై గోరఖ్‌పూర్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఎంపీ సిబ్బంది ఫిర్యాదు చేయగా.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడు నేరుగా ఎంపీకి కాకుండా.ఆయన వ్యక్తిగత కార్యదర్శి శివం ద్వివేదీకి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ద్వివేది పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి రవి కిషన్ మా వర్గాన్ని అవమానించేలా మాట్లాడారు. కాబట్టి అతన్ని కాల్చేస్తాం.అతని కదలికల గురించి నాకు పూర్తిగాతెలుసు.మరోనాలుగు రోజుల్లోనే అతను బిహార్‌కు వస్తున్నాడు.మార్గ మధ్యంలోనే అతన్ని చంపేస్తాం"అని స్పష్టం చేశాడు.అంతేకాకుండా ఆ దుండగుడు ఎంపీని ఉద్దేశిస్తూ పలుఅసభ్యకరమైన, అభ్యంతరకర వ్యాఖ్యలు కూడా చేశాడని ద్వివేది తెలిపారు. అయితే రవి కిషన్ ఏ వర్గాన్ని ఉద్దేశించి ఎలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయలేదని శివం ద్వివేది ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఎంపీ రవి కిషన్ కూడా స్పందించారుఅలాగే ఎంపీకి భద్రత పెంచాలని,బెదిరింపులకు పాల్పడిన నిందితుడిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ సిబ్బంది గోరఖ్‌పూర్ పోలీసులను అభ్యర్థించారు.మరోవైపు తాజా బెదిరింపులపై ఎంపీ రవి కిషన్ కూడా గట్టిగా స్పందించారు.గుర్తు తెలియని ఆ వ్యక్తి తనను ఫోన్‌లో దుర్భాషలాడటంతో పాటు తన తల్లి గురించి కూడా అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడని ఆయన తెలిపారు.ఇవి సమాజంలో ద్వేషం,అరాచకత్వాన్ని వ్యాప్తి చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలని అన్నారు.ఇలాంటి బెదిరింపులకు తాను భయపడను అనిఆయనధైర్యంగాప్రకటించారు.ప్రజాస్వామ్యబలం,సైద్ధాంతిక సంకల్పంతో ఈ బెదిరింపులను ఎదుర్కొంటానని చెప్పారు.ప్రజా సేవ,ధర్మ మార్గంలో నడవాలనేది తన రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.అది తన జీవిత సంకల్పం కూడా అని రవి కిషన్ వ్యాఖ్యానించారు.

## టెన్నిస్‌కు రోహన్ బొప్పన్న గుడ్ బాయ్



**న్యూఢిల్లీ, నవంబర్ 01:**భారత టెన్నిస్‌లో అజరామరమైన అధ్యాయాన్ని రాసిన రోహన్ బోపన్న తన 20 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు.శనివారం (నేడు) సోషల్ మీడియా ద్వారా ఆయన రిటైర్మెంట్ ప్రకటించారు.దాదాపు రెండు దశాబ్దాల పాటు అతను టెన్నిస్ కెరీర్‌ను కొనసాగించాడు.45 ఏళ్ల ఉన్న బొప్పన్న చివరి సారి పారిస్ మాస్టర్స్ ఆడాడు.ఆ టోర్నీలో కజక్ ప్లేయర్‌తో జోడి కట్టాడు.కానీ ఓపెనింగ్ రౌండ్‌లోనే ఆ జంట ఇంటిబాటపట్టింది.పారిస్ మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో ఆడిన కొద్ది రోజులకే బోపన్న ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.భారత టెన్నిస్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా పేరుగాంచిన 45 ఏళ్ల బోపన్న,తన కెరీర్‌లో ఎన్నో శిఖరాలను అధిరోహించాడు. ముఖ్యంగా,43 ఏళ్ల వయసులో 2024లో ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ గెలిచి, ప్రపంచ నెం.1 ర్యాంకును అందుకొని చరిత్ర సృష్టించాడు.అంతకుముందు 2017లో గబ్రియేలా డబ్రోస్కీతో కలిసి ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నాడు.తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘమైన, భావోద్వేగ పోస్ట్ ద్వారా వెల్లడించాడు."జీవితానికి అర్థాన్నిచ్చిన దానికి ఎలా వీడ్కోలు చెప్పాలి? 20 ఏళ్ల మరపురాని ప్రయాణం తర్వాత, నేను అధికారికంగా నా రాకెట్‌కు విశ్రాంతినిస్తున్నాను" అని బోపన్న తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.న్నిస్‌తో తన బంధం ముగియలేదని స్పష్టం చేశాడు.తన ప్రయాణం కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైందని, పగుళ్లిచ్చిన కోర్టుల నుంచి ప్రపంచంలోని అతిపెద్ద వేదికలపై ఆడే స్థాయికి ఎదగడం ఒక కలలా ఉందని గుర్తు చేసుకున్నాడు.ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన తల్లిదండ్రులు,సోదరి,భార్య సుప్రియ,కుమార్తె త్రిధ,కోచ్‌లు,అభిమానులు, దేశానికి కృతజ్ఞతలు తెలిపాడు.భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో లభించిన గొప్ప గౌరవం.త్రివర్ణ పతాకం పేరుతో బరిలోకి దిగిన ప్రతిసారీ ఆ గర్వాన్ని, బాధ్యతను మోశాను" అని బోపన్న ఉద్ఘాటించాడు.తన కెరీర్‌లో మొత్తం ఐదు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌కు చేరిన బోపన్న,డేవిస్ కప్,ఒలింపిక్స్‌లోనూ దేశానికి ప్రాతినిధ్యం వహించాడు.తానుపోటీల నుంచి తప్పుకుంటున్నప్పటికీ,టెన్నిస్‌తో తన బంధం ముగియలేదని స్పష్టం చేశాడు.చిన్న పట్టణాల నుంచి వచ్చే యువ క్రీడాకారులలో స్ఫూర్తి నింపాలనుకుంటున్నాను. ఇది వీడ్కోలు కాదు,నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని బోపన్న తన పోస్ట్‌ను ముగించాడు.

## షట్ డౌన్ తో కుప్పకూలుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ




**వాషింగ్టన్, నవంబర్01:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలవల్ల అమెరికా ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోతున్నది.ప్రపంచ దేశాలపై అధిక సుంకాలవసూలు,విదేశీయుల పై కఠినవీసా విధానాలతో ఉద్యోగులపై ఈప్రభావం తీవ్రంగా పడుతున్నది.అంతేకాకప్రతిపక్షానికి,అధికారపక్షానికి కుదరని సయోధ్యవల్ల ఏర్పడిన షట్‌డౌన్ వల్ల అమెరికా ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైపోతున్నది.కీలకమైన బిల్లుల విషయంలో అధికార, విపక్ష చట్టసభ సభ్యుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్ డౌన్ను ఎదుర్కొంటోంది.31 రోజులుగా అగ్రదేశ ఆర్థిక వ్యవస్థ మూసివేత కొనసాగుతోంది. దానివల్ల అమెరికా సంపదలో 7 బిలియన్ డాలర్లు (రూ.62,149 కోట్లకుపైగా ఆవిరైంది. ఈ మేరకు కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది.17బిలియన్ డాలర్ల సంపద ఆవిరి ఈ షట్ డౌన్ వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి 7 బిలియన్ డాలర్ల సంపద శాశ్వతంగా ఆవిరైంది. ఇది ఇంకా కొనసాగితే.. ఆరు వారాలకు 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థికనష్టం ఏర్పడుతుంది అని బడ్జెట్ ఆఫీస్ అంచనాలు విడుదల చేసింది.ఈ షట్ డౌన్ ఎఫెక్ట్ చిన్నగా మొదలై ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందని కేపీఎంజీ సంస్థలని చీఫ్ ఎకానమిస్ట్ డయాన్ స్వాంక్ ఆందోళన వ్యక్తం చేశారు.బాజ్ మార్కెట్ పై తీవ్ర ప్రభావంఇప్పటికే బలహీనం ఉన్న జాబ్ మార్కెట్‌పై ఈప్రభావం కనిపిస్తోందని ఆర్థికనిపుణులు వెల్లడించారు.ఆర్థిక, విధానపరమైన అనిశ్చితి కారణంగా పలు సంస్థలు పెట్టుబడుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి.మరికొన్ని కృతిరతిమమేధ,ఆటోమేషన్ ను పరీక్షిస్తున్నాయి.ఇవన్నీఉద్యోగాలకు కోతపెడుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ మూసివేత వల్ల వెంటనే ఆర్థిక ప్రభావం పడకపోయినా దీర్ఘకాలంగా కొనసాగితే మాత్రం ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరిస్తున్నారు.



## అల్లు శిరీష్ - నయనిక ఎంగేజ్మెంట్

**టాలీవుడ్, నవంబర్01:**టాలీవుడ్ మెగా కుటుంబంలో మరో శుభసందర్భం ఏర్పడింది.అల్లు అర్జున్ తమ్ముడు, యువ హీరో అల్లు శిరీష్ వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు.ఆయన నయనిక రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నారు.ఈ శుభకార్యం శుక్రవారం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా,సన్నిహితుల సమక్షంలో జరిగింది.రెండు కుటుంబాల పెద్దలు,కొద్దిమంది బంధువులు,స్నేహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక ఎంతో ఆహ్లాదకరంగా సాగింది.నిశ్చితార్థ వేడుకలో అల్లు శిరీష్-నయనిక రెడ్డి ఒకరికి ఒకరు ఉంగరాలు మార్చుకున్నారు. ఈ జంటను ఆశీర్వదించేందుకు మెగా కుటుంబం మొత్తం హాజరైంది. మెగాస్టార్ చిరంజీవి,నిర్మాత నాగబాబు,హీరో రామ్ చరణ్,ఆయన భార్య ఉపాసన, హీరో వరుణ్ తేజ్,అల్లు అరవింద్,అల్లు అర్జున్,ఆయన భార్య స్నేహారెడ్డి,పిల్లలు అయాన్, అర్హ మొదలైన వారు వేడుకలో పాల్గొని సందడి చేశారు.

## జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ రిలీజ్




**టాలీవుడ్, నవంబర్01:**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా,ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం పెద్ది పై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఇందులో కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ను,ఆమె పాత్ర పేరుతో కలిసి అధికారికంగా పరిచయం చేశారు.అచ్చియమ్మగా ఆకట్టుకున్న జాన్వీ-అభిమానుల్లో పెరిగిన అంచనాలు జాన్వీ కపూర్ ఈ చిత్రంలో అచ్చియమ్మ అనే పల్లెటూరి యువతి పాత్రలో కనిపించనుంది. విడుదల చేసిన పోస్టర్‌లో ఆమె డీగ్లామర్ లుక్‌లో ఆకట్టుకుంటూ, గ్రామీణ వాతావరణంలో సహజంగా మిళితమై కనిపిస్తోంది. మేకర్స్,పెద్ది ప్రేమించే ఫైర్‌బ్రాండ్ ఆటిట్యూడ్ ఉన్న అమ్మాయి అచ్చియమ్మ"అంటూ ఆమె పాత్రను వివరిస్తూ పోస్టర్‌ను షేర్ చేశారు.ఈ లుక్‌తో అభిమానుల్లో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.పెద్ది పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా.ఇందులో శివరాజ్‌కుమార్,జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.సంగీతాన్ని ఏఆర్.రెహమాన్ అందిస్తుండగా,సినిమాటోగ్రఫీని రత్నవేలు నిర్వహిస్తున్నారు.ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్,సుకుమార్ రైటింగ్స్,మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఓటమిపై టీమిండియా కెప్టెన్ ఏమన్నారంటే?




**న్యూఢిల్లీ, నవంబర్ 01:**ఆస్ట్రేలియా పేసర్ జోష్ హాజెల్‌వుడ్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో టీమిండియాపై గెలుపు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.మెల్‌బోర్న్ వేదికగా శుక్రవారం జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ విజయంలో హాజెల్‌వుడ్ ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది.మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మా ఓటమికి ప్రధాన కారణం జోష్ హాజెల్‌వుడ్ బౌలింగ్."జోష్ హాజెల్ వుడ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు తీసి మమ్మల్ని కోలుకోలేని దెబ్బతీసాడు.అభిషేక్ శర్మకు కూడా అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అయితే అభిషేక్ చాలా రోజులుగా తన జోరును కొనసాగిస్తున్నాడు.అతనికి తన ఆట ఏంటో, తన గుర్తింపు ఏంటో తెలుసు. ఆ పేరు చెక్కుచెదరకుండా రాణిస్తున్నాడు. అతను ఇదే జోరు కొనసాగిస్తాడని,మా కోసం ఇలాంటి ఇన్నింగ్స్‌లు మరెన్నో ఆడుతాడని ఆశిస్తున్నాం. మేం తొలి మ్యాచ్‌లో ఎలా ఆడామో అలానే ఆడాలనుకుంటున్నాం.ముందుగా బ్యాటింగ్ చేస్తే బాగా ఆడాలి.ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా ఆపై వచ్చి ఆ లక్ష్యాన్ని కాపాడుకోవాలి,అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకే కుప్పకూలింది.ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు.మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు.ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు.మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు.కాస్త కట్టడిగా బౌలింగ్ చేసినా పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడి భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు.అనంతరం ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో 6 వికెట్లకు 126 పరుగులు చేసి గెలుపొందింది.కెప్టెన్ మిచెల్ మార్ష్(26 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 46) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకోగా.ట్రావిస్ హెడ్(15 బంతుల్లో 3 ఫోర్లు,సిక్స్‌తో 28) దూకుడుగా ఆడాడు.భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/26), వరుణ్ చక్రవర్తి(2/23),కుల్దీప్ యాదవ్(2/43) రెండేసి వికెట్లు తీసారు.పవర్ ప్లేలో కాస్త కట్టడిగా బౌలింగ్ చేసినా.బ్యాటింగ్‌లో మరో 20 పరుగులు చేసినా ఫలితం మరోలా ఉండేది.

## మెట్రో రైళ్ల టైమింగ్స్ మార్పు



**హైదరాబాద్, నవంబర్01:**హైదరాబాద్‌నగరంలో రోజువారీగా వేలాది మంది ప్రయాణికులు ఆధారపడే మెట్రో రైళ్ల టైమింగ్స్‌లో కీలక మార్పులు జరిగాయి.హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించిన కొత్తషెడ్యూల్‌ప్రకారం,ఇకపై మెట్రో రైళ్లు ఉదయం 6 గంటలకు ప్రారంభమై రాత్రి11 గంటల వరకు మాత్రమే నడుస్తాయి.ఈ కొత్తటైమింగ్స్ నవంబర్ 3వ తేదీనుంచిఅమల్లోకి రానున్నాయని అధికారులు వెల్లడించారు.అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి మొదటి రైలు ఉదయం 6గంటలకు బయలుదేరుతుందని.అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి చివరి రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరుతుందని పేర్కొంది.వారంలోని అన్ని రోజులూ ఇదే రకమైన టైమింగ్స్ అమల్లోకి వస్తాయని తెలిపింది.దీనికి సంబంధించి ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైల్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టింది.ఈ నిర్ణయం కారణంగా హైదరాబాద్ మెట్రో రైళ్లలో రాత్రి 11 దాటిన తర్వాత ప్రయాణాలు చేసే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకానున్నాయి.ఆ సమయంలో బస్సులు చాలా తక్కువ సంఖ్యలో అందుబాటులో ఉండగా.ఇప్పుడు మెట్రోరైళ్లు కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.